# యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) ఐడిని సృష్టించే విధానం:

యూపిఐ ఐడిని వర్చువల్ పేమెంట్ అడ్రస్ (విపిఎ) అనికూడా పిలుస్తారు. దీన్ని యూపిఐ ఆధారిత బ్యాంక్ యాప్‌ల ద్వారాగానీ లేదా భారత్ ఇంటర్‌ఫేస్ ఫర్ మనీ (భీమ్) యాప్ ద్వారాగానీ సృష్టించుకోవచ్చు.

## యూపిఐ ఆధారిత బ్యాంక్ యాప్ ద్వారా యూపిఐ ఐడిని సృష్టించడం:

1) వినియోగదారుడు తమ మొబైల్ నందు యూపిఐ ఆధారిత బ్యాంక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.
2) వినియోగదారుడు ఐసిఐసిఐ బ్యాంక్ అకౌంట్‌ను కలిగివున్నట్లయితే ఐసిఐసిఐ ఐమొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అదేవిధంగా వినియోగదారుడు పొంది వున్న బ్యాంక్ అకౌంట్‌కు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి.




3) ఐసిఐసిఐ బ్యాంక్ అకౌంట్ కలిగిన వినియోగదారుడు యూపిఐ ఐడిని సృష్టించుకోవడానికి ఐసిఐసిఐ యాప్ హోమ్‌పేజ్ నందు యూపిఐ లింక్‌పై క్లిక్ చేయాలి.
4) యూపిఐ పై ప్రొఫైల్‌లోని క్రియేట్ విపిఏ లింక్ ద్వారా వినియోగదారుడు యూపిఐ ఐడిని సృష్టించుకోవాలి.

5) యూపిఐ ఆధారిత బ్యాంక్ యాప్ ద్వారా సృష్టించిన యూపిఐ ఐడి ఫార్మాట్ **name@BankName or mobile@BankName** తరహాలో వుంటుంది.




6) యూపిఐ ద్వారా బిల్లు చెల్లింపునకు వినియోగదారుడు ఎపిఎస్‌సిడిసిఎల్ లేదా ఎపిఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా యూపిఐ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపులు చేయాలి. వినియోగదారుడు యూపిఐ ఐడి (వర్చువల్ పేమెంట్ అడ్రస్/విపిఏ)ని పొందుపరిచి చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలి.

7) పొందుపరిచిన యూపిఐ ఐడి ఆధారంగా వినియోగదారుని బ్యాంక్ యాప్‌నకు పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ నోటిఫికేషన్‌ను పంపడం జరుగుతుంది.

8) వినియోగదారుడు తన బ్యాంక్ యాప్ నందు బిల్లు చెల్లింపునకు యాక్సెప్ట్ బటన్‌పై క్లిక్ చేయాలి.




9) పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ బిల్లు చెల్లింపును పూర్తి చేసినట్లు ఎపిఎస్‌సిడిసిఎల్ లేదా ఎపిఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా ధృవీకరించడం జరుగుతుంది.

## భీమ్ యాప్ ద్వారా యూపిఐ ఐడిని సృష్టించడం:

1) ఆండ్రాయిడ్ మొబైల్‌ను వినియోగించే వినియోగదారుడు గూగుల్ ప్లేస్టోర్ నందు భీమ్ అని టైప్ చేసి భీమ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలి.







2) ప్రస్తుతం భీమ్ యాప్ ఐఓఎస్ మొబైల్ వినియోగదారులకు అందుబాటులో లేదు
3) భీమ్ యాప్ ఇన్‌స్టాల్ చేసిన తర్వాత భాషను ఎంపిక చేసుకోవాలి. భీమ్ యాప్ వినియోగదారుని మొబైల్ నంబరును ధృవీకరించుటకు వినియోగదారుని అంగీకారాన్ని కోరడం జరుగుతుంది. ఆ తర్వాత నెక్స్ట్ బటన్‌పై క్లిక్ చేసి ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలి.

4) భీమ్ యాప్ ధృవీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత 4 అంకెల పాస్‌కోడ్‌ను పొందుపరచవలెను.




5) పాస్‌కోడ్‌ను నమోదు చేసిన తర్వాత వినియోగదారుడు బ్యాంక్‌ను ఎంపిక చేసుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్వయంచాలకంగా బ్యాంక్ అకౌంట్ వివరాలను వినియోగదారుని మొబైల్ నంబరు ఆధారంగా తెలియజేయడం జరుగుతుంది.
6) భీమ్ యాప్ వినియోగదారుడు యూపిఐ ఐడిని సృష్టించడం కొరకు తన బ్యాంక్ అకౌంట్‌ను ఎంపిక చేసుకోవాలి.

# భీమ్ యాప్ ద్వారా యూపిఐ ఐడిని సృష్టించడం:

7) భీమ్ ఆధారిత యాప్ ద్వారా సృష్టించిన యూపిఐ ఐడి ఫార్మాట్ **name@UPI or mobile@UPI** తరహాలో వుంటుంది.

8) వినియోగదారుడు తన భీమ్ ఆధారిత యూపిఐ ఐడిని ఎపిఎస్‌పిసిడిఎల్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా పొందుపరచినట్లయితే నగదు స్వీకరణ నోటిఫికేషన్ వినియోగదారుని భీమ్ యాప్‌నకు పంపడం జరుగుతుంది.




9) వినియోగదారుని మొబైల్‌కు మరియు యాప్‌కు బిల్లు చెల్లింపు వివరాలను పంపండం జరుగుతుంది.

10) వినియోగదారుడు భీమ్ యాప్‌లోని పే బటన్‌పై క్లిక్ చేసి బిల్లు చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

# ఏపిఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా యూపిఐ విధానంలో బిల్లులు చెల్లించే విధానం:

1) వినియోగదారుడు తమ మొబైల్‌లో గూగుల్ ప్లేస్టోర్ ద్వారా సదరన్ పవర్ లేదా ఏపిఎస్‌పిడిసిఎల్ అని టైప్ చేసి ఏపిఎస్‌పిడిసిఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఇన్‌స్టాల్ చేసుకోవాలి







2) వినియోగదారుడు బిల్లు చెల్లింపు కొరకు సైన్అప్ (Sign up)లేదా క్విక్‌పే(Quick Pay) ఆప్షన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

3) వినియోగదారులు సైన్అప్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపుతోపాటు విద్యుత్తు వినియోగ వివరాలు, చెల్లింపు వివరాలు, ఆధార్ మరియు మొబైల్ మ్యాపింగ్ తదితర అంశాలను తెలుసుకోవచ్చు.

## సైన్అప్ ద్వారా చెల్లింపులు:

1) గూగుల్ సౌకర్యం వున్న విద్యుత్తు వినియోగదారుడు తమ మొబైల్ నంబరు లేదా ఈ-మెయిల్ ఐడి ద్వారా సైన్అప్ ప్రక్రియను పూర్తి చేయాలి.

2) ఏపిఎస్‌పిడిసిఎల్ యాప్ ద్వారా వివిధ అంశాలను తెలుసుకోవడానికి వినియోగదారుడు తమ విద్యుత్ సర్వీసు నంబరును రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా రిజిష్టరు చేయాలి.







3) వినియోగదారుడు తమ 13 అంకెల విద్యుత్ సర్వీసు నంబరును పొందుపరచిన అనంతరం రిజిస్టర్ సర్వీస్ బటన్‌పై క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. సర్వీసు నంబరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఒకసారి పూర్తి చేస్తే సరిపోతుంది. వినియోగదారుడు ఈ ప్రక్రియ ద్వారా 10 సర్వీసు నంబర్లను రిజిస్టర్ చేసుకోవడానికి అవకాశం వుంటుంది.

4) విద్యుత్తు బిల్లులను చెల్లించడానికి బిల్‌పే ఐకాన్‌పై క్లిక్ చేసి, రిజిస్టర్డ్ సర్వీసు నంబరును ఎంపిక చేసుకోవాలి.







5) విద్యుత్తు బిల్లుకు సంబంధించిన వివరాలను వినియోగదారుడు బిల్‌పే సెక్షన్‌నందు చూసుకోవచ్చు.

6) వినియోగదారుడు పేమెంట్ ఐకాన్‌ను ఎంపిక చేసుకుని పే బటన్‌పై క్లిక్ చేసి చెల్లింపు చేయవచ్చు.







7) వినియోగదారుడు పేమెంట్ గేట్‌వే పేజ్ నందు పేమెంట్ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపు ప్రకియను కొనసాగించాలి.

8) యూపిఐ ద్వారా బిల్లు చెల్లింపునకు వినియోగదారుడు యూపిఐ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపులు చేయాలి. వినియోగదారుడు యూపిఐ ఐడి ( వెర్చువల్ పేమెంట్ అడ్రస్/ విపిఏ)ని పొందుపరిచి చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలి.







9) పొందుపరిచిన యూపిఐ ఐడి ఆధారంగా వినియోగదారుని బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్‌నకు పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ నోటిఫికేషన్‌ను పంపడం జరుగుతుంది.

10)వినియోగదారుడు తన బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్ నందు బిల్లు చెల్లింపునకు యాక్సెప్ట్ బటన్ పై క్లిక్ చేయాలి. పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ బిల్లు చెల్లింపును పూర్తి చేసినట్లు ధృవీకరించడం జరుగుతుంది.




## క్విక్‌పే ద్వారా చెల్లింపులు:

1) వినియోగదారుడు ఎపిఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్ హోమ్ పేజ్ నందు క్విక్‌పే ఆప్షన్‌ను ఎంచుకోవాలి.







2) వినియోగదారుడు తమ 13 అంకెల విద్యుత్ సర్వీసు నంబరు మరియు మొబైల్ నంబరును పొందుపరచిన తర్వాత ప్రొసీడ్ బటన్‌పై క్లిక్ చేయాలి.

3) విద్యుత్తు బిల్లుకు సంబంధించిన వివరాలను చూసుకుని వినియోగదారుడు పే బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా చెల్లింపు కొనసాగించవచ్చు.







4) వినియోగదారుడు పేమెంట్ గేట్‌వే పేజ్ నందు పేమెంట్ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలి.

5) యూపిఐ ద్వారా బిల్లు చెల్లింపునకు వినియోగదారుడు యూపిఐ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపులు చేయాలి. వినియోగదారుడు యూపిఐ ఐడి (వర్చువల్ పేమెంట్ అడ్రస్/విపిఏ)ని పొందుపరిచి చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలి.







6) పొందుపరిచిన యూపిఐ ఐడి ఆధారంగా వినియోగదారుని బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్‌నకు పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ నోటిఫికేషన్‌ను పంపడం జరుగుతుంది.




7) వినియోగదారుడు బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్ నందు బిల్లు చెల్లింపునకు యాక్సెప్ట్ బటన్‌పై క్లిక్ చేయాలి. పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ బిల్లు చెల్లింపును పూర్తి చేసినట్లు ధృవీకరించడం జరుగుతుంది.

# ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ ద్వారా యూపిఐ విధానంలో బిల్లులు చెల్లించే విధానం:

1. వినియోగదారుడు ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి **(www.apspdcl.in)**



2. ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ హోమ్‌పేజ్ నందు పే బిల్ ఆన్‌లైన్ లింక్‌పై క్లిక్ చేయాలి



3. వినియోగదారులు యూపిఐ ద్వారా బిల్లుల చెల్లింపు కొరకు బిల్ డెస్క్ లేదా ఐసిఐసిఐ బ్యాంక్ (టెక్ ప్రాసెస్) పేమెంట్ గేట్‌వేను ఎంపిక చేసుకోవాలి



4. వినియోగదారుడు తమ 13 అంకెల సర్వీసు నంబరును నమోదు చేసిన తర్వాత సబ్‌మిట్ బటన్‌ను క్లిక్ చేయాలి.



5. బిల్లు వివరములు మరియు చెల్లించవలసిన రుసుమును తెలియజేయబడిన ఆ తర్వాత బిల్లు చెల్లింపునకు సబ్‌మిట్ బటన్‌పై క్లిక్ చేయాలి



6. పేమెంట్ గేట్‌వే పేజ్ నందు వినియోగదారులకు డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, యూపిఐ, భారత్ క్యూఆర్‌లలో ఏదేని ఒక ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపులు చేయవచ్చు.



7. యూపిఐ ద్వారా బిల్లు చెల్లింపునకు వినియోగదారుడు యూపిఐ ఆప్షన్‌ను ఎంచుకుని చెల్లింపులు చేయాలి. వినియోగదారుడు యూపిఐ ఐడి (వెర్చువల్ పేమెంట్ అడ్రస్/విపిఏ)ని పొందుపరిచి చెల్లింపు ప్రక్రియను కొనసాగించాలి.

8. పొందుపరిచిన యూపిఐ ఐడి ఆధారంగా వినియోగదారుని బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్‌నకు



పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ నోటిఫికేషన్‌ను పంపడం జరుగుతుంది.

9. వినియోగదారుడు తన బ్యాంక్ యాప్ లేదా భీమ్ యాప్ నందు బిల్లు చెల్లింపునకు యాక్సెప్ట్ బటన్‌పై క్లిక్ చేయాలి.




10. పేమెంట్ గేట్‌వే ప్రొవైడర్ బిల్లు చెల్లింపును పూర్తి చేసినట్లు ఎపిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్ ద్వారా ధృవీకరించడం జరుగుతుంది.